పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

లక్ష్యం సాధించకుంటే చర్యలు తప్పవు

- గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- పన్నుల వసూళ్ల పురోగతిపై అధికారులతో సమీక్ష

వరంగల్, ఫిబ్రవరి 28 : పన్నుల సేకరణలో నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోకుంటే చర్యలు తప్పవని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఆమె పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల సీడీఎంఏ వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించిన విధంగా అదనపు కమిషనర్ స్థాయి నుంచి వార్డు అధికారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించకుంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఆర్ఐ, బిల్ కలెక్టర్లు ప్రతి రోజూ 300 ఇళ్లను సందర్శించి పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం లక్ష్యంపై దృష్టి సారించాలన్నారు. పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించకుంటే ఫర్నిచర్ జప్తు చేయాలని ఆదేశించారు. అతి తక్కువ పన్నులు వసూళ్లు చేస్తున్న ఆర్ఐ, బిల్ కలెక్టర్లపై ఆర్వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పన్ను చెల్లింపుదారులకు పేమెంట్ లింక్‌లు పంపించాలని సూచించారు. లింక్ నుంచే పన్నులు చెల్లించే వెసులుబాటు ఉండేలా చూడాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 117.27 కోట్ల లక్ష్యం కాగా, రూ.52.66కోట్లు వసూలు చేసినట్లు అధికారులు కమిషనర్‌కు తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, రాజేశ్వర్, ఆర్వోలు శ్రీనివాస్, యూసుఫొద్దీన్ పాల్గొన్నారు.

రైలు కిందపడి రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

తిరుపతి (ఫైల్)

కాజీపేట, ఫిబ్రవరి 28 : అనారోగ్యం, మానసిక స్థితి సరిగాలేని ఓ రైల్వే ఉద్యోగి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మడికొండ సమీపంలో శుక్రవారం జరిగింది. కాజీపేట జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మడికొండ వినాయక నగర్‌కు చెందిన రైల్వే ఉద్యోగి పెనుకుల తిరుపతి (41)కి గతంలో తలకు దెబ్బ తాకడంతో అప్పటి నుంచి మానసిక స్థితి సరిగా లేదు. శుక్రవారం పెండ్యాల్- కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య మడికొండ శివారులోని మాస్టర్ జీ పాఠశాల సమీపంలో ఇంటర్‌సిటీ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య అర్చన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

మహిళలు, బాలికల సంక్షేమానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న జిల్లా స్త్రీ, శిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జయంతి

ఆత్మకూరు, ఫిబ్రవరి 28 : మహిళలు, బాలికల సంక్షేమానికి అందరం కలిసి పని చేయాలని జిల్లా స్త్రీ, శిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జయంతి అన్నారు. శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో దామెర, ఆత్మకూరు మండలాల అంగన్‌వాడీ టీచర్లకు లింగాధారిత హింస నివారణ, పరిష్కారంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల్లో మహిళలు సమస్యలను ఎదుర్కొనేలా ఎదగాలన్నారు. మహిళకు అండగా చట్టాలు, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్వోదయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, సీడీపీవో స్వాతి, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, పరకాల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు పద్మావతి, రాణి, నసీమా, ఉమ సర్వోదయ సంస్థ సభ్యులు ఇందిర, చాపర్తి రవీందర్, శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ అవసరం

శాయంపేట, ఫిబ్రవరి 28 : విద్యార్థులందరికీ ఆర్థిక క్రమశిక్షణ అవసరమని ఎస్‌బీఐ మేనేజర్ రాజేశ్ అన్నారు. శుక్రవారం శాయంపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిని, విద్స్ స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు మారపల్లి క్రాంతికుమార్, విజయ్, ప్రసాద్ పాల్గొన్నారు.

'పది' పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, ఫిబ్రవరి 28 : ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 12,010 మంది (6339 మంది బాలురు, 5671 మంది బాలికలు) విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని, ఇందుకుగాను 67 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 21నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణకు 67మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 67మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, 67 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులను నియమించామన్నారు. డీఈవో వాసంతి పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ ఆధ్వర్యంలో చేస్తున్న నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్, డీపీవో లక్ష్మీరమాకాంత్, డీఎల్పీవో గంగాభవాని, పోస్టల్ అధికారి పాపాజీ, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్‌సింగ్, ఏటీవో అన్వర్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి గంగారెడ్డి, ఎంవీఐ వేణుగోపాల్ పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్..

ఇంటర్ పరీక్షల నిర్వహణపై సీఎస్ శాంతి కుమారి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి గోపాల్, ఆర్డీవో రాథోడ్ రమేశ్ ఉన్నారు.

కేయూలో 'మెడికవర్' మెడికల్ క్యాంపు

బీపీ చెక్ చేసుకుంటున్న కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం, పక్కన వీసీ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 28 : కాకతీయ యూనివర్సిటీ సమ్మక్క ఉమెన్స్ హాస్టల్‌లో స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో విద్యార్థులకు హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ నిరంజన్ శ్రీనివాస్ నిర్వహించగా, వాగ్దేవి ఫార్మసీ కాలేజీ వారు ఉచితంగా మందులు అందజేశారు. వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం, క్యాంపస్ ప్రిన్సిపాల్ మనోహర్, హాస్టల్ డైరెక్టర్ ఎల్పీ రాజ్‌కుమార్, అడిషనల్ డైరెక్టర్స్ సుజాత, నరేందర్ పాల్గొన్నారు.

'మానవ అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం'..

మానవ మనుగడ, అభివృద్ధి సైన్స్‌తో ముడిపడి ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ప్రతాపరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ప్రతి రంగానికి విస్తరించిందన్నారు. ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్(టాస్) ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి, జోనల్ కో ఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు. అలాగే కేయూలో క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ మనోహర్ అధ్యక్షతన సెనేట్ హాల్ లో నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశ ప్రగతి సైన్స్‌పై ఆధారపడి ఉందన్నారు. ప్రొఫెసర్ మునిరత్నం, హైదరాబాద్ ఎన్‌జీఆర్ఐ ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త సెంథిల్‌కుమార్, రిజిస్ట్రార్ రామచంద్రం, హనుమంత్, వెంకట్రామరెడ్డి, క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మమత హాజరయ్యారు.

జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ..

కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో '75 ఇయర్స్ ఆఫ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్-మైల్‌స్టోన్స్-ఇష్యూస్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై 18, 19 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తునట్టు సెల్ డైరెక్టర్ రాజమణి తెలిపారు. సదస్సు పోస్టర్లను వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం ఆవిష్కరించారు. పాలక మండలి సభ్యులు సురేశ్‌లాల్, చిర్రా రాజు, పుల్లూరి సుధాకర్, గాదె సమ్మయ్య, మనోహర్, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్, రామనాథ్‌కిషన్ పాల్గొన్నారు.

యునానీ వైద్యం ఎంతో ప్రయోజనకరం

నయీంనగర్, ఫిబ్రవరి 28 : యునానీ సహజ సిద్ధమైన ప్రకృతి వైద్యమని, మానవాళి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని వరంగల్ ఆయూష్ ఉప సంచాలకులు డాక్టర్ ప్రమీలాదేవి అన్నారు. లష్కర్‌సింగారంలో శుక్రవారం ఉచిత యునానీ వైద్య శిబిరం నిర్వహించారు. కల్తీమయమైన తినుబండరాలు, ఫాస్ట్‌ఫుడ్‌తో చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఆయుర్వేదం, యునానీ వైద్యంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నర్సయ్య, మహేందర్, యుగేంధర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 28 : ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని టీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జాక్ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి(టీఎంయూ), కన్వీనర్ మౌలానా(ఎన్ఎంయూ), కో కన్వీనర్ కత్తుల యాదయ్య(బీకేయూ) డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ ఆఫీస్‌లో వరంగల్ రీజియన్ సమ్మె సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూనియన్ల పునరుద్ధరణ, ఉద్యోగ భద్రత, 2021 వేతన సవరణ, ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయాలన్న ప్రధాన డిమాండ్లతో యజమాన్యానికి ఈ నెల 27న సమ్మె నోటీస్ ఇచ్చామన్నారు. ఎండీ సజ్జనార్ ఔట్‌సోర్సింగ్ డైవర్లను రెగ్యులర్ ప్రాతిపదికన రిక్రూట్‌మెంట్ చేయాలని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జాక్ నేతలు శ్రీనివాస్, యాకస్వామి, జీఎస్ పాణి, వీఆర్ కృష్ణ, వీకే స్వామి, ఎల్లయ్య, రవీందర్, కుమార్, మురళి పాల్గొన్నారు.

ముల్కనూరు సహకార సంఘ అభివృద్ధిపై కెన్యాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

సదస్సులో మాట్లాడుతున్న ముల్కనూరు సహకార సంఘం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28 : కెన్యాలోని మొంబాసా నగరంలో నిర్వహిస్తున్న నెడాక్ జనరల్ అసెంబ్లీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం పాలక వర్గం, పరస్పర సభ్యుల సహకారం, ఆర్థిక ప్రగతి గురించి అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 'అండర్‌స్టాండింగ్ ది కెన్యా మోడల్ ఆఫ్ కో-ఆపరేటివ్స్ అండ్ అగ్రికల్చరల్ సిస్టమ్స్ స్టడీ విజిట్'లో భాగంగా ఆయన పర్యటించారు. ఆసియా-పసిఫిక్ దేశాల వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి నెట్‌వర్క్ సమావేశం ఫిబ్రవరి 24 నుంచి 28వ తేదీ వరకు జరిగింది. సమావేశంలో ఎన్సీడీసీ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ పంకజ్ కుమార్ బన్సాల్, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంగాని పాల్గొన్నారు.

ప్రయాణికుడికి బ్రాస్లెట్ అప్పగించిన కండక్టర్

బస్సులో పోగొట్టుకున్న బ్రాస్లెట్‌ను పోలీసుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేస్తున్న కండక్టర్ రాజయ్య

కాజీపేట, ఫిబ్రవరి 28 : ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న బంగారు బ్రాస్లెట్‌ను కండక్టర్ తిరిగి అప్పగించాడు. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ప్రేమ్ కుమార్ శుక్రవారం జనగామకు ఆర్టీసీ బస్సులో వెళ్లాడు. అతడి బ్రాస్లెట్ బస్సులో పడిపోయింది. కండక్టర్ రాజయ్య దాన్ని గమనించి కాజీపేట పోలీసులకు అప్పగించగా, ప్రయాణికుడు ప్రేమ్ కుమార్‌కు అందజేశారు. బస్సు కండక్టర్ రాజయ్య నిజాయితీని పోలీసులు అభినందించారు. ఎస్సై నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

WANTED TEACHERS

★WANTED TEACHERS For High School Section with B. Ed., & For Primary Section with Graduation. Send your Resume Whatsapp:9949033066/9989429744.
NTW-482

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కాజీపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంసీపీఐ(యూ) సభ్యులు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

కాజీపేట/శాయంపేట, ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంతవరకు నేరవేర్చలేదని, తక్షణమే అమలు చేయాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ బావ్‌సింగ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి రావడం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసింది ఏమీ లేదన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, మహిళా రంగాలకు రానున్న బడ్జెట్‌లో 40శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలిచ్చి, ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో విజయ్, నవనీత, మౌనిక పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలు కోసం కావాల్సిన నిధుల సేకరణకు రూ.100కోట్లకు పైబడి ఆస్తి ఉన్న వారిపై ప్రజా సంక్షేమ పన్ను విధించాలని కోరుతూ ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ శాయంపేట తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి కొందరు అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దు చేసి పేదలకు పంపిణీ చేయాలన్నారు. మిర్చి రైతాంగానికి మద్దతు ధరతో పాటు బోనస్ ప్రకటించి కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. పెంట తిరుపతి, పెద్దిరెడ్డి మహేందర్‌రెడ్డి, చిలుకల రాజన్న, వీరగాని రంజిత్, అంబాల సమ్మయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పరకాల, ఫిబ్రవరి 28 : వార్డుల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌కు వినతిపత్రం అందించారు. నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, కుక్కల బెడద నివారించాలని కోరారు.

రిటైర్డ్ పోలీసులకు సీపీ సన్మానం

సుబేదారి, ఫిబ్రవరి 28 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన ఏసీపీ భోజరాజు, ఎస్సైలు సాధిక్ అలీ, రవీందర్, మధుబాబును సీపీ అంబర్ కిశోర్ ఝా శుక్రవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేశ్‌కుమార్, ఏసీపీలు నాగయ్య, సురేంద్ర, సత్యనారాయణ, ఆర్ఐలు సతీశ్, శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, ఆర్ఎస్సై శ్రవణ్‌తో పాటు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కమలాపూర్, ఫిబ్రవరి 28 : ఎంజేపీ జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పోలీస్ కళా బృందం శుక్రవారం అవగాహన కల్పించింది. గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడి విద్యార్థులు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి అమ్మినా, తాగినా 87125 84473 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930కి కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ ఏసీపీ సైదులు, ఎస్సై రాజు, కళా బృందం ఇన్‌చార్జి ఎస్సై నాగమణి, హెడ్ కానిస్టేబుల్ విలియం, విక్రమ్, రాజు, చిరంజీవి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ హరీశ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

హసన్‌పర్తి : ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఉదయ్‌కుమార్

న్యూస్ నెట్‌వర్క్, ఫిబ్రవరి 28 : విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ అన్నారు. కళాశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం ఎంజేపీ పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. దామెర మండలం ఓగులాపురం శివారులోని డిస్నీల్యాండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యార్థులు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి పలు సైన్స్ ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య మాట్లాడుతూ.. భవిష్యత్‌లో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని, సైన్స్‌పై అధ్యయనాలు చేస్తూ దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ సైన్స్ ఎగ్జిబిట్లు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ బాలుగు శోభారాణి, దయ్యాల రాకేశ్‌భాను, దయ్యాల దినేష్‌చందర్ పాల్గొన్నారు. కమలాపూర్ మండలంలోని ఎంజేపీ బాలుర విద్యాలయంలో విద్యార్థులు రూపొందించిన పలు ఎగ్జిబిట్లను రీజినల్ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్ తిలకించారు. విద్యాలయంలో 130 ఎగ్జిబిట్లను ఏర్పాటు చేయించిన సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు. హసన్‌పర్తి మండలంలోని జయగిరి ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను ప్రిన్సిపాల్ వెంకటప్రసాద్ పరిశీలించారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారులోని ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో టెక్నోపియా-2025 వేడుకలను నిట్ బౌతికశాస్త్ర ప్రొఫెసర్ ఖానాపురం ఉదయ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్‌మోహన్ ప్రారంభించారు. జగన్ మోహన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేలా బోధిస్తున్నామని తెలిపారు. హెచ్ఎం శేషగిరిరావు పాల్గొన్నారు. బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ.. సైన్స్‌ను ఆదరించాలని, మూఢ నమ్మకాలను పారదోలాలన్నారు. హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో టీజీ కాస్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, కేయూ ప్రొఫెసర్ ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు జాతీయ విజ్ఞాన దినోత్సవ థీమ్‌పై వివరించారు. శాయంపేట మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లు ప్రదర్శించారు.

దామెర : సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యార్థులు

ముగిసిన రెండో విడుత కుల గణన సర్వే

గ్రేటర్‌లో 1,037 మంది సమాచారం నమోదు

వరంగల్, ఫిబ్రవరి 28 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడుత కులగణన సర్వే ముగిసింది. 16 నుంచి 28వ తేదీ వరకు కులగణన సర్వే కోసం ప్రజాపాలన కేంద్రాల్లో అవకాశం కల్పించారు. గ్రేటర్ కార్పొరేషన్‌లో కేవలం 1,037 మంది మాత్రమే సమాచారం నమోదు చేసుకున్నారు. ఈ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు బల్దియా అధికారులు తెలిపారు.

నూతన స్తంభం ఏర్పాటు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

అధికారులు ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ స్తంభం

న్యూశాయంపేట, ఫిబ్రవరి 28 : హనుమకొండ హంటర్‌రోడ్డు జూపార్కు ఎదురుగా విద్యుత్ స్తంభం విరిగి పడిపోగా, 'డేంజర్ యమ డేంజర్.. రోడ్డుపై ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభం' అనే వార్తను నమస్తే తెలంగాణ ఈ నెల 21న ప్రచురించింది. కాగా, విద్యుత్ అధికారులు స్పందించి విరిగిన స్తంభం స్థానంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

ఇందిరమ్మ నమూనా ఇల్లు పరిశీలన

మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో విద్యాలత

ధర్మసాగర్, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇంటిని శుక్రవారం జడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. అనంతరం ధర్మసాగర్, నర్సింగరావుపల్లె గ్రామాల నర్సరీలను తనిఖీ చేశారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో అనిల్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ చంద్రు నాయక్, ఎంపీవో అప్జల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిబాబు ఉన్నారు.

పార్వతీ అమ్మవారి పుస్తెలతాడు చోరీ

బంగారు పుస్తెలతాడును చోరీ చేసిన దొంగ

దామెర, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని దామేశ్వరాలయం(శివాలయం)లోని పార్వతీ అమ్మవారి పుస్తెల తాడు చోరీకి గురైన ఘటన శుక్రవారం ఆల